దసరా, బతుకమ్మ సంబురాల షాపింగ్ స్పెషల్

ADVT.SPL

జేఎన్‌టీయూహెచ్‌లో సౌత్‌జోన్ కబడ్డీ పురుషుల జట్టు ఎంపిక

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్ ఇండోర్ స్టేడియంలో సౌత్‌జోన్ కబడ్డీ పురుషుల జట్టు ఎంపిక శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూయుహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమాన్ని సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎస్ఎస్ దిలీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో జరిగాయి. వివిధ కళాశాలలకు చెందిన 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

వైభవంగా శరన్నవరాత్రోత్సవాలు

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో దసరా నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. పలు దేవాలయాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు మహిళలు సామూహిక కుంకుమార్చనల్లో పాల్గొన్నారు.

– కూకట్‌పల్లి(జోన్‌బృందం)



పర్వత్‌నగర్ చౌరస్తాలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు



మహాత్మాగాంధీ నగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో..



హస్మత్‌పేట్ చౌరస్తాలోని అమ్మవారిని దర్శించుకున్న కళాబృందం



ఆల్విన్‌కాలనీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో సామూహిక కుంకుమార్చన

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే, గ్రాడ్యుయేషన్ వేడుకలు కూకట్‌పల్లిలోని అశోకా గార్డెన్‌లో శుక్రవారం జరిగాయి. కార్యక్రమానికి సభాధ్యక్షుడిగా కళాశాల చైర్మన్ కె. నరేష్, డైరెక్టర్ కె.వి. లావణ్య , డీన్ మౌనిక, ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. మీరావలి, అధ్యాపకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ వెంకటేష్ నేత హాజరై మాట్లాడారు. చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో పలువురు కార్పొరేటర్‌లు, పార్టీల నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలను ఎదిరించిన ధీర వనిత అని, ఆమె స్ఫూర్తిని నేటితరం కొనసాగించాలన్నారు.

– కూకట్‌పల్లి(జోన్‌బృందం)



నివాళులర్పిస్తున్న బండి రమేష్, వెంకటేశ్వరరావు



మూసాపేట ధోబిఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న తూము శ్రావణ్‌కుమార్, పగడాల బాబురావు

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ లైన్‌మెన్

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ కాలనీలోని విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలాన్ని ఏసీబీ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. గచ్చిబౌలి డివిజన్‌కు చెందిన జూనియర్ లైన్‌మెన్ శ్రీకాంత్ గౌడ్ కేపీహెచ్‌బీ వసంత్‌నగర్ సెక్షన్‌లో పనిచేస్తున్నాడు. కొంత కాలంగా నిబంధనలకు విరుద్ధంగా మీటర్స్ జారీ చేయటం, కేబుల్స్ లాగుతున్నారని తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అదే విధంగా ఓ ఫిర్యాదుదారుడి ఇంటిలో వైరింగ్ మార్చటానికి, విద్యుత్ మీటర్ సీల్ చేయటానికి, 5 కేవీ నుంచి 11 కేవీకి విద్యుత్ వైర్ మార్చటానికి 30 వేల రూపాయలు డిమాండ్ చేశాడు. శుక్రవారం 11 వేలు డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

మతిస్థిమితం లేని బాలుడి అదృశ్యం

మోతీనగర్: మతిస్థిమితం లేని బాలుడు అదృశ్యమైన సంఘటన అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ సామల వెంకట రెడ్డి వివరాల ప్రకారం .. రాజీవ్ గాంధీనగర్ బి బ్లాక్‌కు చెందిన ఎండీ ఖాజిమ్ కుమారుడు ఎండీ రేహాన్ (17) బుధవారం మధ్యాహ్నం ఆడుకుంటానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదృశ్యమైనప్పుడు పచ్చ కలర్ షర్టు వేసుకున్నాడని తెలిపారు. ఎవరికైనా ఆచూకీ లభిస్తే ఎస్ఐ మాల్యానాయక్ 87126 63691, బాబు తల్లి సాజిదా 9866253471, అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ నెంబర్ 8712663699 నెంబర్లలో తెలియజేయాలని కోరారు. ఈ మేరకు సెక్టార్ ఎస్ఐ మాల్యానాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బతుకమ్మ ఆడిన మహిళా పోలీస్



మహిళా ఎస్ఐలు, కానిస్టేబుళ్లకు నగదు బహుమతి అందజేస్తున్న ఏసీపీ నరేష్ రెడ్డి

బాలానగర్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ డివిజన్ పోలీసులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అట్ల బతుకమ్మ వేడుకలను చింతల్‌లోని ఎంపీఆర్ ఫంక్షన్ హాల్‌లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. చిత్తూ చిత్తూల బొమ్మ... శివుడీ ముద్దుల గుమ్మా అంటూ బాలానగర్ మహిళా పోలీసులు ఆడిపాడిన తీరు ఆకట్టుకుంది. బాలానగర్ మహిళా పోలీసులకు ప్రథమ బహుమతి దక్కించుకున్నారు.